




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 6 జూన్ 2025


# ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి

◆ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా

## చెత్తను శుభ్రపరచిణన ఎమ్మెల్యే సంజీవరెడ్డి




మిగతా 4లో

# పారిశ్రామిక ప్రాంతమైన కాజీపల్లి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ఎంపీ రఘునందన్ రావు



మిగతా 5లో

# ప్లాస్టిక్ కవర్ల వాడకంపై ఘాటు విమర్శలు ఉన్నాయి

◆ "ప్రతి ఒక్కరు మారాలి... కానీ మున్సిపాలిటీ తీరు మారదు!"



మిగతా 8లో

# పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే




మిగతా 5లో

# రైతు మహోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్



మిగతా 4లో

# ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా అధికారులు

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ భూములను మెదక్ ఆర్డీవో రమాదేవి.. మెదక్ జిల్లా డిపిఓ యాదయ్య లు గురువారం పరిశీలించారు.. గతంలో జీవో నెంబర్ 58 59 కింద దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరించి భూములను పరిశీలించారు.. సర్వే నెంబర్ 1.. సర్వేనెంబర్ 258 లో ఉన్న ప్రభుత్వ భూములను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డి ఎల్ పి ఓ సురేష్ బాబు.. తాసిల్దార్ శ్రీనివాస్.. ఇన్చార్జ్ ఎంపీడీవో షాకీర్ అలీ.. ఆర్ ఐ రమేష్ తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామం మరియు తండా లో ఇందిరమ్మ గృహాలకు ముగ్గులు వేసి భూమి పూజ కార్యక్రమం ఏఈ సౌజన్య మరియు సెక్రెటరీ సంపత్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వ సహాయంతో ఇల్లు నిర్మించుకుందామని ఎదురు చూసామని ఆ కల నేటితో రేవంత్ రెడ్డి నిర్ణయం వల్ల నెరవేరిందని కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంశీధర్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ రాములు నాయక్ , ప్రవీణ్ కుమార్, తలారి రాజు, ఆత్మ కమిటీ మెంబర్ మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూముల సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం

## : మెదక్ ఆర్డిఓ రమాదేవి

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాలలో రైతుల భూముల సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం ప్రభుత్వం తీసుకు వచ్చిందని మెదక్ ఆర్డిఓ రమాదేవి అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భూ భారతి చట్టం ద్వారా గ్రామాలలో రైతులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. గ్రామంలో పలువురు రైతులు వారి సమస్యలకు సంబంధించి అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు.. ఈ కార్యక్రమంలో పేట తాసిల్దార్ శ్రీనివాస్..



హేయ్ రమేష్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే

## శాఖ పరమైన చర్యలు తప్పవు

### – కానిస్టేబుల్ రాజు కుమార్ పై సస్పెషన్ వేటు

#### : జిల్లా ఇన్చార్జి ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ వెల్లడి



కొల్చారం మేజర్ న్యూస్ : కొల్చారం మెదక్ జిల్లా తిమ్మక్కపల్లి సమీపంలో రెండు టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు, మెదక్ రూరల్ ఎస్సై మురళి తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. ఎదురుగా వస్తున్న రెండు టిప్పర్లను ఆపి, వాటిలో ఇసుక రవాణాకు సంబంధించిన వే బిల్లులను చూపించమని డ్రైవర్లను అడిగారు. కానీ వారు ఏవిధమైన పత్రాలు చూపించలేదు.

ఈ సమయంలో కొల్చారం పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ రాజు కుమార్ అక్కడికి వచ్చి, ఎస్సై మురళి విధులకు అడ్డంకులు సృష్టించారు. అక్రమ ఇసుక రవాణాదారులకు మద్దతుగా వ్యవహరించడం, వాహనాలకు ఎస్కార్ట్ లా సహకరించడంపై ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, మెదక్ జిల్లా ఇన్చార్జి ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ సంబంధిత కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ...."విధుల్లో నిబద్ధతతోపాటు నైతిక విలువలు పాటించాలి. అనైతిక చర్యలు, నిర్లక్ష్యము, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు సహకరించే వారిని ఉపేక్షించేది లేదు అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవు.



# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విఠల్.. బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ లు అన్నారు.. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లో బిజెపి నాయకులు మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు.. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఎం కృష్ణ. సుభాష్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పర్యావరణ దినోత్సవ వేడుకలు



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం అన్ని గ్రామాల్లో పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన కొల్చారం మండల బిజెపి నాయకులు బూత్ అధ్యక్షులు గురువారం కొల్చారం మండలం చిన్న ఘన్పూర్ లో గల బూత్ నంబర్ 56 మరియు 57 లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా మరియు నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్నందున మొక్కలు నాటి సంతోషం వ్యక్తం చేశారు బిజెపి మండల అధ్యక్షులు ఘన్పూర్ హరీష్ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి పల్లె రఘుకాంత్ శక్తి కేంద్రం ఇంచార్జ్ మల్లేష్ యాదవ్ మరియు వివిధ కార్యకర్తలు కలిసి చిన్న ఘనపూర్ పాఠశాల ఆవరణలో మొక్కలునాటడం జరిగింది అలాగే ఏటిగడ్డ మాదాపూర్ లో 69వ బూత్ అధ్యక్షులు తలారి శేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది ప్రధాన కార్యదర్శి బుడ్డాయిపల్లి మానేయ మండల్ ఉపాధ్యక్షుడు ఎలాకుర్తి వెంకట్ మండల్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మాదిగ సుధాకర్ పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

# భూ భారతి చట్టం రైతుల పాలిట చుట్టం

**: దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ - భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - అక్బర్ పేట భూంపల్లి మండల తహశీల్దార్ మల్లికార్జున్ రెడ్డి**

దుబ్బాక మేజర్ న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ కొత్త ఆర్.ఓ.ఆర్ భూ భారతి 2025 చట్టం రైతుల పాలిట చుట్టం లాగా పనిచేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంలో అక్రమాలకు తావు లేదని తెలిపారు. ఈ భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు తీరుతాయని భావితరాలకు సమస్యలు రాకుండా ప్రతి రైతుకి సమస్య తీర్చే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించబడిందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్ తెలిపారు. అక్బర్ పేట భూంపల్లి మండల తహశీల్దార్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు మండలంలోని ప్రతి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 6వ తేదీన నగరం, బేగంపేట, 9వ తేదీన రామేశ్వరంపల్లి, భూంపల్లి, 10వ తేదీన చిన్న నిజాంపేట, 11వ తేదీన పోతారెడ్డిపేట, 12వ




తేదీన బొప్పాపురం, 13వ తేదీన రుద్రారం,16వ తేదీన చౌదర్పల్లి, 17వ తేదీన మోతే, 18వ తేదీన జంగాపల్లి, 19వ తేదీన అల్మాస్పూర్, 20వ తేదీన వీరారెడ్డి పల్లి గ్రామాలలో గ్రామపంచాయతీల వద్ద భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, కూడా వెల్లి డైరెక్టర్ వెలుపుల యాదగిరి ముదిరాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపరి రమేష్, బోడోల్ల దేవరాజు వెలుపుల నరసింహులు, గోపరి స్వామి, గొడుగుపల్లి బిక్షపతి, గోపరి యాదగిరి మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# భాజపా మండల కార్యవర్గ సమావేశం

కొండాపూర్ మేజర్:భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి నూతల మండల కార్యవర్గాన్ని ప్రకటించారు. పార్టీ మండల అధ్యక్షునిగా శ్రీకాంత్ రెడ్డి (గుంతపల్లి). ప్రధాన కార్యదర్శులుగా కృష్ణ గౌడ్ (మారేపల్లి). శివకుమార్ (తొగర్ పల్లి). ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్ గౌడ్ (మల్కాపూర్). వెంకటేశం( అనంతసాగర్). మాధవి (మల్కాపూర్). వెంకట్ రెడ్డి (గొల్లపల్లి). కార్యదర్శులుగా మల్లారెడ్డి( గంగారం). శాంత (మాచేపల్లి). వీరేశం (కోనాపూర్). ప్రియాంక( మల్లేపల్లి). కోశాధికారి మల్లేశం గౌడ్( గుంతపల్లి). 34 మంది కార్యవర్గ సభ్యులతో పూర్తి మండల కమిటీని ప్రకటించడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ బాధ్యత తీసుకున్న కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ సిద్ధాంతాలను విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బలోపేతం చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజాభివృద్ధికి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం : ఈ కార్యదర్శి కటకం శ్రీనివాస్

కొండాపూర్ మేజర్ న్యూస్:- ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్లేపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో పంచాయతీ కార్యదర్శి కటకం శ్రీనివాస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడుతూ భావితరాలకు. కలుషితం లేని వాతావరణాన్ని అందించాలని తెలిపారు. నాటిన మొక్కలను కాపాడుతూ మనిషి మనుగడ కొనసాగాలంటే ఆక్సిజన్ అవసరమని ఆక్సిజన్ కావాలంటే చెట్లు పెంచాలని కచ్చితంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## : రామాయంపేట అటవీ శాఖ రేంజర్ విద్యాసాగర్ వెల్లడి

రామాయంపేట మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు శక్తివంతం లేకుండా కృషి చేయాలని రామాయంపేట అటవీశాఖ రేంజర్ విద్యాసాగర్ పిలుపునిచ్చారు... గురువారం నాడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రామాయంపేట మండలంలోని అక్కన్నపేట-తోనిగండ్ల గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న పర్యాటక ఉద్యానవనము-ంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని కోరారు.. పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రజలకు అవగాహన



కల్పించడానికి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యులు చేస్తున్న సేవా నిరతిని ఆయన కొని యాడారు... అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పర్యావరణ పరిరక్షణ కోసం యువతి యువకులు, అన్ని వర్గాల ప్రజానీకం మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ మనమందరం పర్యావరణ పరిరక్షణ కోసం శక్తివంచ న



లేకుండా కృషి చేసినప్పుడు దానికంటూ ఒక సార్థకత లభిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం పర్యావరణ దినోత్సవాన్ని పండగ లాగ జరుపుకోవాలని సూచించారు. జిల్లా ఉపాధ్యక్షుడు P. లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరు అడవుల రక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డి. జి. శ్రీనివాస శర్మ, కామారెడ్డి జిల్లా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జయపాల్ రెడ్డి, డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ గీత, అటవీ శాఖ సిబ్బంది ఆశం, కృష్ణ, లక్ష్మణ్, రామ నీల, మహేష్, ప్రశాంత్, వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ రామ్ కుమార్ తో పాటు విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.
విద్యార్థులకు అవగాహన..
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అటవీశాఖ అధికారులు అవగాహన కల్పించారు. వారిని అక్కన్నపేట అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి ప్లాస్టిక్ నిర్మూలన, వన్యప్రాణుల సంరక్షణ, మొక్కలు నాటడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు.

## భూభారతి రెవెన్యూ ను రైతులు సద్వినియం చేసుకోవాలి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండలం వెంకటాపూర్(కె)గ్రామంలో గురువారం మూడవ రోజు భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు,భూ సమస్యలు ఉన్న రైతులు తమ అర్జీలను రెవెన్యూ సిబ్బందికి అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం గ్రామాల్లో భూభారత రెవెన్యూ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం ఈ నెల 12 వ తేదీ వరకు మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు, రైతులు ఎవరైనా భూ సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులకు అర్జీలు పెట్టుకోవాలని వాటిని పరిశీలించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు,ఇట్టి సువర్ణ అవకాశాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ ఐ ప్రీతీ,సీనియర్ అసిస్టెంట్ రమేష్, ముత్యాల సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కాస రాజేశం,భాస్కర్ గౌడ్, మహేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనవధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మోహన్ నాయక్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగం గౌడ్,కుమారుడు శ్రావణ్ గౌడ్, మనస్వల వివాహానికి లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్,హాజరై నవవధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రామాగౌడ్,సురేష్ నాయక్,సుభాష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం



కొండాపూర్ మేజర్ న్యూస్ :మల్లేపల్లి హనుమాన్ దేవాలయంలో హనుమాన్ దేవాలయములో శ్రీ రాముని విగ్రహ ప్రతిష్టతో పాటు శివనంది సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్టాపన ఆలయ ముందు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాన్ని రుత్వికులు వేదమంత్రోచ్చారణ మధ్య కన్నుల పండువగ నిర్వహించారు . గురువారం ఉదయం హనుమాన్ దేవాలయంలో యంత్ర విగ్రహ ప్రతిష్ట కర్తన్యాసము ప్రాణ హనుమాన్ దేవాలయంలో యంత్ర విగ్రహ ప్రతిష్ట కర్తన్యాసము ప్రాణప్రతిష్ట మూల మంత్ర హోమం హనుమాన్ దేవాలయంలో యంత్ర విగ్రహ ప్రతిష్ట, కర్తన్యాసము, ప్రాణ ప్రతిష్ట, మూలమంత్ర హోమం, శ్రీ సీతారాముల కల్యాణాన్ని అశేష భక్తజన సం దోహం మధ్య రమనీయంగా జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విఠల్, నరసింహారెడ్డి, పాండురంగం, రాందాస్. జగదీశ్వర్. భూపాల్ రెడ్డి. శివారెడ్డి. గౌతమ్ రెడ్డి . రామకృష్ణారెడ్డి. కృష్ణమూర్తి. సతీష్ , మానయ్య, రామప్ప,రామా రావు దేశ్ పాండే , గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మెప్మా అంగన్ వాడీ, ఆశ వర్కర్లకు సాధారణ యోగా పై శిక్షణ



రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆదేశానుసారం జరుగుతున్న యోగ పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీలు మరియు మెప్మా లకు శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో సాధారణ యోగా ప్రోటోకాల్ గురించి వివరించారు. కార్యక్రమంలో ధ్యానం తో పాటు ప్రాణాయామంలోని ఉజ్జయి, భస్త్రిక, శీతలి ప్రాణాయామాలు మరియు సిద్ధాసనం, పద్మాసనం వంటి ఆసనాలపై శిక్షణను ఇచ్చారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆయువు పట్టు

## : దుబ్బాక మున్సిపల్ కమిషనర్ కె రమేష్ కుమార్

దుబ్బాక మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆయువు పట్టు అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని దుబ్బాక పుర కమిషనర్ కే. రమేష్ కుమార్ తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని దుబ్బాక పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై వంద రోజులు, 50 కార్యక్రమాలు అనే బృహత్ ప్రణాళికలో భాగంగా సిబ్బందితో కలిసి మొక్కలు నాటి, ట్రీ గార్డులను ఏర్పాటు చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో పర్యావరణ పరిరక్షణకు, మానవాళి, జీవకోటి మునగడకు మొక్కలే జీవనాధారం అని గుర్తు చేశారు. పురపాలికలో బృహత్తు ప్రణాళిక అమలులో భాగంగా త్వరలో వనమహోత్సవం పేరుతో దాదాపు 30 వేల మొక్కలను నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో పురపాలికలోని అన్ని వార్డుల్లో స్వచ్ఛత, పారిశుద్ధ్యం, ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తామన్నారు. వార్డుల్లో మురుగు కాల్వల శుభ్రత, పిచ్చి మొక్కల తొలగింపు, దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం నూతన పురపాలిక



కమిషనర్ రమేష్ కుమార్ ను మెప్మా ఆర్పీలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పురపాలిక ఏ ఈ శ్రీకాంత్, సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, మెప్మా సిఒ సరిత, వర్క్ ఇన్స్పెక్టర్ బుస ప్రవీణ్, మెప్మా ఆర్పీలు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి

## ◆ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా చెత్తను శుభ్రపరచిణన ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు మానవ మనుగడకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్ సంజీవరెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో చెత్తను శుభ్రపరచి అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మొక్కలను నాటి ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మనది కాదని ఎక్కడ పడితే అక్కడ చెత్త వేసి అపరిశుభ్రంగా ఉంచరాదని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని అందరం కలిసికట్టుగా కాపాడుకుందాం అని ఎమ్మెల్యే ఈ అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మాజీ ఎంపీటీసీలు పండరి



రెడ్డి, ముంతాజ్ సెట్ మండల పార్టీ అధ్యక్షులు తాహెర్ అలీ కౌన్సిలర్లు సద్దాం, హనుమాంన్లు, శంకర్ ముదిరాజ్, సర్దార్ నాయక్, మరియు మున్సిపల్ అధికారులు, సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు మహోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : రైతు మహోత్సవం కార్యక్రమంలో రైతులు పెద్ద మొత్తంలో భాగస్వాములై వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు తెలుసుకొని అధిక దిగుబడులు, రాబడిని సాధించే మెలకువలను తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం మనుచౌదరి పిలుపునిచ్చారు. ఈ నెల 6, 7, 8 తేదీలలో రైతు మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించే హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీనిలో చేస్తున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లానే కాకుండా కరీంనగర్, హనుమకొండ, జనగామ జిల్లాల నుండి రైతులను ఈ కార్యక్రమానికి తీసుకువచ్చి సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానం, సాంకేతికత కూడిన వ్యవసాయం ఏ విధంగా చేయాలి. వాణిజ్య పంటలు ఏ విధంగా ఉంటాయని ఆయిల్ ఫామ్ పంటలు పండించడం ఎలా అనేవి వర్క్ షాప్స్, డెమో ద్వారా రైతులకు వివరించడం జరుగుతుందని అన్నారు. ఇలా రైతులే కాకుండా ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్స్, శాస్త్రవేత్తలు, వ్యవసాయ కాలేజీల నుండి ప్రొఫెసర్స్, వివిధ వ్యవసాయ సంబంధిత కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక శాఖల అధికారులందరూ ఇందులో భాగస్వాములు అవుతున్నారన్నారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతు వేదిక క్లస్టర్ల నుండి జిల్లాలోని అన్ని రైతు వేదికల ద్వారా రైతులను మొబలైజ్ చేసి 6,7,8 తేదీలలో నిర్వహించే ఈ కార్యక్రమానికి బస్సుల ద్వారా రైతులను తీసుకురావడనికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇక్కడ 134 స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని 6, 7, 8 తేదీలలో రైతులు రాగానే వాటిని సందర్శించి అవగాహన పెంచుకొని, ఫామ్ మెకానైజేషన్ కు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. లేటెస్ట్ టెక్నాలజీపై రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని 1000 నుండి 1500 మంది రైతులు సౌకర్యం వంతంగా కూర్చునే సీటింగ్, ఎల్ఈడి స్క్రీన్స్, కూలర్లు మరియు ఏసీ సౌకర్యంతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన రైన్ ప్రూఫ్ జర్మన్ హాంగర్ టెంట్ లో ప్రతి అరగంటకు ఒక సెక్షన్ చొప్పున వర్క్ షాప్ నిర్వహించి వ్యవసాయ సంబంధిత వివిధ అంశాల పైన ఆయా నిపుణులతో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులకు డెమో చూపించడం వారికి అర్థమయ్యే రీతిలో చెప్పడం జరుగుతుందని, రైతులకు త్రాగునీరు, మరుగుదొడ్డి, మధ్యాహ్న భోజనం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, వేల మంది రైతులు మరియు ఇతరులు ఈ కార్యక్రమానికి వస్తున్నందున ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా పోలీస్ శాఖకు సూచనలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. విద్యుత్ సరఫరాలో సమస్య రాకుండా విద్యుత్ శాఖ వారికి, ముందస్తు జాగ్రత్తల కోసం ఫైర్ సర్వీస్ వారికి, త్రాగునీరు కోసం ఆర్ డబ్ల్యూఎస్ వారికి, శానిటేషన్ పనుల కోసం మున్సిపాలిటీ, ప్లాస్టిక్ నియంత్రణ కొరకు స్టీల్ ప్లేట్లు ఏర్పాటుకు పంచాయతీ సిబ్బందికి, భోజనాల కోసం డిఆర్డిఏను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం అందరూ ఈ కార్యక్రమానికి సహకరించి రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు.

మొదటిరోజు 6 ఆరవ తేదీ నాడు 4500 మంది రైతులతో పాటుగా శాస్త్రవేత్తలు, తదితరులు మొత్తం 6500 మంది పాల్గొంటారని, ఏడవ తేదీ నాడు 4,000 మంది, 8 తేదీ నాడు 4000 మందిని అంచనా వేస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఇప్పటికే రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా వస్తున్నారని వారితోపాటు ఇతర ప్రజా ప్రతినిధులను కూడా వ్యక్తిగతంగా ఆహ్వానం పలికామని వారి వీలును బట్టి వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, ఏసీపి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ శాఖ జయింట్ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు సంబంధిత శాఖల ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారిచేయనైనది.

## జోగిపేటలో ప్రపంచ పర్యావరణ దినోత్సవము



అందోల్ మేజర్ న్యూస్: ఆందోల్ జోగిపేట పురపాలక సంఘము లో 100 రోజుల ఆక్షన్ ప్లాన్ లో భాగంగా గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవమును పురస్కరించుకొని కమిషనర్ తిరుపతి ఆధ్వర్యంలో పట్టణములోని పెద్ద చెరువు లో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించారు. చెరువు గట్టు పైన పర్యావరణాన్ని కాపాడుకొనుటకు మొక్కలు నాటారు. వార్డులలో ఇంటింటికి వ్యర్థాల నిర్వహణ పై అవగాహన కల్పించారు. తడి పొడి చెత్త ను వేరుగా చేసి మునిసిపల్ సిబ్బందికి అందించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తీసుకోవలసిన జగ్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఏఈఈ శ్రీకాంత్, ఆర్.ఓ. శ్రీధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, ఆర్ .ఐ నారాయణ మెప్మ టి యం సి బిక్షపతి, మెప్మా ఆర్ పీ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామానికి చెందిన ముత్యం గారి ఉదయ్ కిరణ్ తండ్రి జనార్ధన్ వయస్సు 22 సంవత్సరాలు కులం ముదిరాజ్ వ్యక్తి ట్రాక్టర్ మెకానిక్ మరియు సౌండ్ సిస్టం డీజే పనులు చేసి జీవిస్తున్నాడు అదే మాదిరిగా తేదీ బుధవారం నాడు సాయంత్రం అందాజ 7 గంటల సమయంలో మృతుడు ఉదయ్ కిరణ్ మరియు చాకలి గణేష్ మరియు దేవులపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ ముగ్గురు కలిసి ఎల్లాపూర్ శ్రీనివాస్ ఆటోలో పోతిరెడ్డిపల్లి తండాకు వెళ్లి కేతావత్ నవీన్ వివాహ వేడుకలో సౌండ్ ఫీడ్ చేసే సమయంలో రాత్రి 10:45 గంటల సమయంలో కే దావత్ బిక్షపతి ఇంట్లో నుండి కరెంటు తీసుకొని ప్రయత్నంలో ప్రమాదవశక్తుగా ముత్యం ఉదయ్ కిరణ్ కి కరెంట్ షాక్ తగిరి కింద పడిపోయినాడు అతనిని చికిత్స నిమిత్తము మెదక్ లోని సూఫీ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొని పోగా అక్కడ డ్యూటీ డాక్టర్ చెక్ చేసి చనిపోయినాడు అని ధ్రువీకరించినాడు అని మృతుడి తండ్రి ఆగు ముత్యం గారి జనార్ధన్ ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ బుధవారం తేదీ 05.06.2025 నాడు ఉదయం 8 గంటల సమయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# వివిధ శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖే నియోజకవర్గం పలు మండలాలలోని వివిధ గ్రామాలలో జరిగిన వివాహ శుభకార్యాలు మరియు వివిధ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పండరి, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ సర్పంచ్ సంగప్ప, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోపాల్, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, నాయకులు ఈశ్వర్ గౌడ్ ప్రశాంత్ సాగర్, తదితరులు పాల్గొన్నారు .

# పారిశ్రామిక ప్రాంతమైన కాజీపల్లి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## – ఎంపీ రఘునందన్ రావు ను కలిసి విజ్ఞప్తి చేసిన గ్రామస్తులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజీపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం గ్రామ నాయకుల ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు స్థానిక నాయకులు మాట్లాడుతూ.... కాజిపల్లి పారిశ్రామిక ప్రాంతంగా సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. పెద్దమాలయం నుంచి శివాలయం ద్వారా నరసింహస్వామి ఆలయం వరకు రహదారిని మంజూరు చేయాలని, ఆలయ కమిటీకి అటవీ అధికారులు నుంచి అభ్యంతరాలు అంతరాయం కలవకుండా చొరవ చూపాలన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి మంజీరా పైప్ లైన్ పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. గండిచేరువు ఎఫ్టీఎల్ పరిధిని తగ్గించాలని ఎంపీని కోరారు. గ్రామానికి మంజూరైన పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు చిట్ల సత్యనారాయణ, నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ భార్గవ్, ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్, ఆలయ కమిటీ చైర్మన్ శ్రవణ్, సీనియర్ బిజెపి నాయకులు కొండా రాజు, కొండా వెంకట్, గ్రామస్తులు రాములు గుప్తా, ఆంజనేయులు, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన నిజాంపేట మండలం బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు గురువారం శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రావు చేతుల మీద కలెక్టర్ కార్యాలయంలో ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకులు వినోద్ నాయక్, శ్రీనివాస్ నాయక్, గ్రామ అధ్యక్షులు బోడపట్ల స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని పలు మున్సిపల్ వార్డులలో తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు కాంగ్రెస్ పార్టీ పేదవాడి కోసం ఆలోచించే పార్టీ అని పేదవాడి కడుపు నింపాలని ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అలాగే ప్రతి మహిళలకు ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణం మరియు ప్రతి పేదవాడి ఇండ్లల్లో వెలుగులు నింపాలని గ్రామలలో మరియు పట్టణలలో ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఎప్పుడూ ఉన్న పేద ప్రజల అభ్యున్నతి కోసమే పని చేస్తుందని పేద ప్రజలకు ముఖ్యంగా అవసరమైన కుడు మరియు గూడు ఇవి రెండూ ఉంటే వారికి జీవితంలో ఏలాంటి ఇబ్బందులు ఉండవని తెలుసుకునే మా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సన్న బియ్యం రూపంలో పేద ప్రజలకు అందిస్తున్నామని అలాగే ఇండ్లు లేని నిరుపేదలకు గూడును ఏర్పాటు చేసి ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో మాట్లాడుతూ పేద ప్రజలకు గతంలో కూడా కాంగ్రెస్ ఆదుకుంది ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాతనే ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నయాని ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు



ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ డిఈ సతీష్ హౌసింగ్ ఏఈ తివారి తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ తాజా మాజీ కౌన్సిలర్లు వివేకానంద హనుమాన్లు సద్దాం, మజీద్,మండల పార్టీ అధ్యక్షులు తాహెర్ అలీ మాజీ ఎంపీటీసీలు పండరి రెడ్డి, ముంతాజ్ సెట్, రామకృష్ మోహినిద్దిన్, శ్రీకాంత్ రెడ్డి, నరేష్ యాదవ్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మరియు పట్టణ మైనారిటీ నాయకులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజు కొనసాగిన భూభారతి సదస్సులు జంగంపేట్,వావిలాల లో సదస్సులు





జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని జంగంపేట్, వావిలాల గ్రామంలో గురువారం భూభారతిలో భాగంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా జంగంపేట్ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ దేవదాసు, ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ, డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ బృందం హాజరై రైతుల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దేవదాస్ మాట్లాడుతూ... భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని రైతులు స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడోరోజు సదస్సులో మొత్తం 61 దరఖాస్తులు రాగా వాటిలో జంగంపేట నుంచి19 ఆర్జీలు, వావిలాల నుంచి52 దరఖాస్తులు వచ్చాయన్నారు. జిన్నారం మండలం పరిధిలో భూ సమస్యలను పరిష్కరించాలని స్థానిక నాయకులు, రైతులు తాసిల్దార్ కు ఆర్జీలను అందజేశారు. జంగంపేట్ లో జరిగిన రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో సిబ్బంది రైతుల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మౌలాలి స్వప్న ఆయా గ్రామాల రైతులు స్థానికులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం

## – పాల్గొన్న సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం నాడు ఇందిరమ్మ గృహాలకు సిడిసి చైర్మన్ గడిల రామిరెడ్డి చేతిలో మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సదాశివపేట మండలం లోని మాచిరెడ్డిపల్లి, ఆరూరు, ఇశ్రితబాద్, ముబారక్పూర్ గొల్లగూడెం గ్రామాలలో గురువారం నాడు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆరూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిసి చైర్మన్ మాట్లాడుతూ ఆరూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి భూ సమస్యలను వినతుల రూపంలో స్వీకరించి పరిష్కారం మార్గం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి, ఎమ్మార్వో సరస్వతి, హౌసింగ్ డిఈ మాధవరెడ్డి, ఎంపీఓ సంతోష్ కుమార్, ఏఈ రేష్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిద్దన్న, మాజీ ఎంపిటిసి ఒగ్గు శ్రీనివాస్, చింటూ గౌడ్, గ్రామపంచాయతీ సెక్రటరీలు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ మందిరంలో హరినామ అఖండ సప్త కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం శ్రీ శ్రీ భక్త మార్కండేయ మందిరంలో హరినామ అఖండ సప్త కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడు బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐ కాలేజీలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోండి

## -ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపల్ నందివాడ రామానుజ

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఇరుకోడు గ్రామ శివారులో ఉన్న ఐటిఐ కాలేజీలో అడ్మిషన్లు పొందేందుకు అర్హులైన స్టూడెంట్స్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపల్ నందివాడ రామానుజ తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, డ్రాఫ్ టు మెన్ సివిల్, కంప్యూటర్ ఆపరేటర్ ఎండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విబాగాలలో అవకాశాలు ఉన్నాయని, https//www.ititelanaga.gov.in వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా ఈ నెల 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫీజు 100 రూపాయలు ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే స్టూడెంట్ ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, మెయిల్ ఐడి తప్పనిసరిగా ఇవ్వాలని, ఆగస్టు ఒకటి నాటికి 14 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని అన్నారు. మరిన్ని వివరాల కోసం 8309865463, 9866205046 నెంబర్లలో డీఈవో తిరుపతి ని సంప్రదించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : మండలంలోని పింప్పడ్ పల్లి గ్రామంలో పలువురు లబ్ధిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గురువారం నాడు మండల నాయకులు,అధికారులు పూజాకార్యక్రమం నిర్వహించి,కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి సుభాష్ పాటిల్, మాజీ ఎంపీటీసీ కృష్ణ,నాయకులు రాజు కురుమ, రఫిక్ మియా, బస్సు లింగప్ప, శివకుమార్, మోహన్, స్వామి దాస్, అంజి యాదవ్, ఏఈ సౌమ్య పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా సువర్చలా హనుమత్ కళ్యాణం



సిద్దిపేట:మేజర్ న్యూస్:సిద్దిపేట పట్టణం,పాత మార్కెట్ కూడలిలోని వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో గురువారం శ్రీ సువర్చలా హనుమత్ కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

తెలంగాణలో 14 సంవత్సరాల క్రితం మొట్ట మొదటి సారి ప్రారంభమైన ఈ వినూత్న కళ్యాణం భక్తజన రంజకంగా సాగింది.ఉదయం గణపతి పూజతో ప్రారంభమైన ఉత్సవం మన్యుసూక్త మహాభిషేకం, అర్చన,హోమములతో కొనసాగింది.అనంతరం స్వామివారి విగ్రహాలను ఊరేగింపు శావా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జై శ్రీరామ్,జై హనుమాన్ నినాదాలు మార్మోగాయి.మహిళలు మంగళ హారతులతో స్వామికి స్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు,మంగళ వాయిద్యాల మధ్య కల్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది.

కళ్యాణోత్సవానికి నేతృత్వం వహించిన ప్రముఖ వేద పండితులు శేష ఫని మాట్లాడుతూ లోక కళ్యానార్థం దేవతల ఆదేశం మేరకు బ్రహ్మచారిగా ఉన్న హనుమంతుడు తన గురువైన సూర్యదేవుని మానస పుత్రిక సువర్చలా దేవిని కళ్యాణం చేసుకొని నవ బ్రహ్మగా మారాడని వివరించారు.హనుమాన్ నామ స్మరణ ముక్తికి మార్గమన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ ఉత్సవంలో బ్రహ్మశ్రీ అరవ పల్లి రఘురామ శర్మ,ఆలయ ఈవో రవికుమార్ శర్మ,మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి,ఆలయ పూజారి రాం బహదూర్



ద్వివేది,ఉత్సవ నిర్వాహకులు పారుపల్లి ఈశ్వర్ చరణ్,పజ్జూరి హరి,బాల మల్లేశం,ఆత్మా రాములు,నరేష్,ధర్మపురి, చింత రాము,శ్రీధర్,గందె ఎల్లేషం,కటకం మోనయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లేపల్లిలో కన్నుల పండువగా
# ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

కొండాపూర్: హనుమాన్ దేవాలయంలో హనుమాన్ దేవాలయములో శ్రీం రాముని విగ్రహ ప్రతిష్టతో పాటు శివనంది సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్టాపన ఆలయ ముందు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాన్ని రుత్వికులు వేదమంత్రోచ్చారణ మధ్య కన్నుల పండువగ నిర్వహించారు . గురువారం ఉదయం హనుమాన్ దేవాలయంలో యంత్ర విగ్రహ ప్రతిష్ట కర్తన్యాసము ప్రాణ హనుమాన్ దేవాలయంలో యంత్ర విగ్రహ ప్రతిష్ట కర్తన్యాసము ప్రాణప్రతిష్ట మూల మంత్ర హోమం హనుమాన్ దేవాలయంలో యంత్ర విగ్రహ ప్రతిష్ట, కర్తన్యాసము, ప్రాణ ప్రతిష్ట, మూలమంత్ర హోమం, శ్రీ సీతారాముల కల్యాణాన్ని అశేష భక్తజన సందోహం మధ్య రమనీయంగా జరిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విఠల్, నరసింహారెడ్డి, పాండురంగం, జగదీశ్వర్ , మానయ్య, రామప్ప,రామా రావు దేశ్ పాండే , గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు

## : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్టిబాబు - 17 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ



ఆందోల్ మెజర్ న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు.అందోల్ జోగిపేట మున్సిపల్ 17 వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ఈరోజు మొదటి విడత లో భాగంగా గురువారం (ప్రోసిడింగ్స్) ఇండ్ల అనుమతి పత్రాలను ఇంటి పట్టాదారులకు అందజేశారు. అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, వార్డు ఇంచార్జ్ ప్రసాద్, వార్డు ఆర్ పి. అనిత, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు అంతం. శ్రీనివాస్, మమత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడోద్దు అండగా ఉంటాను

## -మృతురాలి కుటుంబ సభ్యులకు కేవీఆర్ పరామర్శ



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:అధైర్య పడోద్దు అండగా ఉంటానని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు అన్నారు. రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ ఒగ్గు మురళి తల్లి ఒగ్గు లక్ష్మీ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా, విషయం తెలుసుకున్న ఆయన గురువారం ఒగ్గు మురళి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# గజ్వేల్‌లో పర్యావరణం పై అవగాహన ర్యాలీ



గజ్వేల్, మేజర్ న్యూస్ : ఇంటింటా 100 రోజుల అవగాహన కార్యక్రమాలో భాగంగా 4వరోజు పర్యావరణం దినోత్సవం సందర్బంగా గురువారం ప్రజ్ఞాపూర్ లోని ఇందిరాగాంధీ చౌక్ నుండి జగదేవపూర్ రోడ్ వరకు పర్యావరణం పై అవగహన ర్యాలీ తీయడం జరిగినది. అనంతరం ముత్రాజ్ పల్లి లోని బరి చెరువు వద్ద వన మహోత్సవం కార్యక్రమంలో చెట్లను నాటడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మేనేజర్, ఆర్ ఓ, ఆర్ఐ, సానిటరీ ఇన్స్పెక్టర్, కార్యాలయ అధికారులు, వార్డ్ ఆఫీసర్, మెప్మా ఆర్ పి లు, ఎస్ హెచ్ జి సభ్యులు, కార్యాలయ సిబ్బంది, ప్రజలు పలుగోనడం జరిగినది.

# నేడు సీఎం పర్యటన సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్

## : గజ్వేల్ ఏసిపి నర్సింలు



గజ్వేల్, మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం, తిరుమలపూర్ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున నేడు 06-06-2025 న సమయం మధ్యాహ్నం 1 నుండి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని గజ్వేల్ ఏసిపి నర్సింలు తెలిపారు. ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ ప్రజ్ఞాపూర్ నుండి జగదేవపూర్ మీదుగా భువనగిరి వెళ్లే (హెవీ వెహికల్స్) లారీలు, కంటైనర్లు, డీసీఎంల వాహనదారులు ప్రజ్ఞాపూర్, జగదేవపూర్ ఔటర్ రింగ్ రోడ్ రాజీవ్ రహదారి గౌరారం, ములుగు, నుండి శామీర్ పేట ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా భువనగిరి వెళ్లాలి అని తెలిపారు. హెవీ వెహికల్స్ వాహనదారులు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ నుండి వెళ్లాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# రెవెన్యూ సదస్సులో పాల్గొన్న సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో గురువారం నాడు రెవెన్యూ సదస్సు నిర్వహించి భూ సమస్యలను, వినతుల రూపంలో స్వీకరించి పరిష్కారం మార్గం చూపనున్నారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సరస్వతీ, ఎంపీడీవో లక్ష్మీ, డిఈ మాధవ రెడ్డి, ఏఈ రేష్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, ఒగ్గు శ్రీనివాస్ ఆరూరు గ్రామస్తులు గ్రామ మాజీ సర్పంచ్ మధు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, మేదరి విటల్, మానయ్య, సదాశివుడు, అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

## పర్యావరణాన్ని కాపాడాలి : ఎంపీడీవో సంగ్రామ్

నిజాంపేట్ మెజర్ న్యూస్ :పర్యావరణ పరిరక్షణకు మానవ మనుగడకు ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని నిజాంపేట్ ఎంపీడీవో సంగ్రామ్ అన్నారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం నారాయణఖేడ్



నియోజకవర్గం లో నిజాంపేట్ మండల్ పరిషత్ కార్యాలయం ఆవరణలో



మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి ఆరోగ్యానికి ప్రతి వ్యక్తికి జీవిత కాలంలో 28 మొక్కలు అవసరం అన్నారు అలాగే నిజాంపేట్ మండలంలోని దామరచెరువు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల మార్కెటింగ్ చేసి ముగ్గు పోసి ప్రారంభించిన ఎంపీడీవో సంగ్రామ్ ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ సాయి రెడ్డి మాజీ సర్పంచ్ జగన్ చారి పంచాయతీ సెక్రెటరీ సీనియర్ నాయకులు రాధా కిషన్ గ్రామస్తులు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి



రేగోడు మేజర్ న్యూస్: భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. గురువారం రేగోడు మండలంలోని జగిర్యాల గ్రామంలో నిర్వహించిన భూభారతి, రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఆయన రైతులతో మాట్లాడుతూ భూ సమస్యలు ఏవైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే మీ సమస్యలు పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ దత్తా రెడ్డి, ఆర్ ఐ ఫిరోజ్, లక్ష్మణ్, రాములు, సిబ్బంది. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోవుల రక్షణకు వినతి

## - ఎస్పీకి విశ్వహిందూ పరిషత్ వినతి పత్రం



సంగారెడ్డి, జూన్ 5:మేజర్ న్యూస్ : గోవుల రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ నేతలు గురువారం సంగారెడ్డిలోని ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. జిల్లా ఎస్పీ పరితోష్ కు వినతిపత్రం సమర్పించిన వారు, జిల్లాలోని చెక్‌పోస్టుల వద్ద వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గోవధ, అక్రమ గోవుల రవాణా జరగకుండా కట్టడి చేయడం అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం గోవుల రక్షణకు కట్టుబడి ఉండాలని, అవసరమైతే ప్రత్యేక దళాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మప్రసార స్టేట్ కో కన్వీనర్ సుభాష్ చందర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్, రాష్ట్ర నాయకులు బ్రహ్మానంద గౌడ్, ఇతర నాయకులు ప్రకాష్, రవి పాల్గొన్నారు. అలాగే బజరంగ్ దళ్ ప్రతినిధులు ప్రభు గౌడ్, సురేష్, మనోజ్, లక్ష్మణ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతగా గోవుల సంరక్షణను తీసుకోవాల్సిన అవసరం ఉందని నేతలు అన్నారు. త్వరలోనే జిల్లా వ్యాప్తంగా గోవుల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అంకుర్ విలాస మొక్క నాటిన కాలనీవాసులు






రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని అంకుర్ విల్లాస్ లో మల్లేపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సమిష్టిగా పాల్గొని మొక్కలు నాటారు అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి వారి పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలని పరిశు




భ్రంగా ఉంచుకోవాలని మనది కాదని ఎక్కడ పడితే అక్కడ చెత్త వేసి అపరిశు భ్రంగా ఉంచరాదని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని అందరం కలిసికట్టుగా కాపాడుకుందాం అని అన్నారు ఈ కార్యక్రమంలో దినేష్ రఘురాం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదిత్య శ్రీనాథ్ రెడ్డి దిలీప్ కుమార్ కర్ణాకర్ రెడ్డి అప్పారావు వెంకట్ రెడ్డి గోపి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిలో ప్రతి ఒక్క భూ సమస్య పరిష్కరించాలి

## : ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి




తూప్రాన్ మేజర్ న్యూస్ : గురువారం భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో మాసాయిపేట మండలంలో పోతినపల్లి గ్రామంలో భూ భారతి సదస్సు నిర్వహించారు గ్రామంలో ఆర్జీలు 70 దరఖాస్తులను రెవెన్యూ సదస్సులు తీసుకున్నట్లు ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి పేర్కొన్నారు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా చేపడుతున్న భూభారతి చట్టం రైతులు ఎమ్మార్వో ఆఫీస్ లో వెళ్లకుండా ప్రతి ఒక్కరు మీ గ్రామానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు ,సదస్సు లో ప్రతి ఒక్కరూ అందించిన దరఖాస్తును పరిశీలించి పరిష్కార దిశగా కృషిచేయాలన్నారు. రైతుల సమస్యలను ముందుగా అర్థం చేసుకోవాలన్నారు. హెల్ప్ డెస్క్ సహకారంతో దరఖాస్తులను ఎటువంటి తప్పులు దొర్లకుండా పూర్తి చేసి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# రైతుల భూముల సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టంపై ములుగు తహసిల్దార్

గజ్వేల్ ములుగు మేజర్ న్యూస్ : గ్రామాలలో భూభారతి చట్టం అమలు చేస్తుందని ములుగు తహసిల్దార్ ఆరిఫా అన్నారు. గురువారం ములుగు మండలంలోని అడవి మజీద్ గ్రామపంచాయతీ వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పలు రైతులు సమస్యల పై తాసిల్దార్ కు వినతి పత్రాలు సమర్పించారు భూభారతిచట్టంతో గ్రామాలలో భూముల విషయంలో






ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారం జరుగుతుందనీ ఈ సందర్భంగా గ్రామంలో పలు రైతులు తమకు సంబంధించిన భూముల సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహులు మిగతా సిబ్బంది. తోపాటు గ్రామ మాజీ సర్పంచ్ కాజా నైముద్దీన్. షాహిద్. కొమ్ము మల్లేష్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్ల వాడకంపై ఘాటు విమర్శలు ఉన్నాయి

## ◆ "ప్రతి ఒక్కరు మారాలి... కానీ మున్సిపాలిటీ తీరు మారదు!"




సంగారెడ్డి మేజర్ న్యూస్: "ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లకు దూరంగా ఉండాలి. మార్పు మన నుంచి ప్రారంభం కావాలి" అని డీఆర్వో పద్మజ రాణి పేర్కొన్నారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆమె స్పష్టంగా చెప్పారు – పాలిథిన్ కవర్లు వాడకూడదు. అయినా సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో పరిస్థితి భిన్నంగా ఉంది. నిబంధనలు కేవలం మాటలకే పరిమితమయ్యాయి. మార్కెట్లలో ఎవరు పడితే వారు ప్లాస్టిక్ కవర్లు అమ్ముతున్నారు, వినియోగిస్తున్నారు. నిషేధం నామమాత్రంగా మారిపోయింది.


మున్సిపాలిటీ కమిషనర్లు ఎవరెవరొచ్చినా, పర్యావరణ పరిరక్షణపై మార్పు మాత్రం కనిపించడంలేదు. అధికారుల నిర్లక్ష్యం వల్లే సమస్య కొనసాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ఈ సమస్యపై స్పందిస్తారో లేదో అనేది ఇప్పుడే చర్చనీయాంశమైంది. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొని పర్యావరణ పరిరక్షణపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. కానీ కేవలం సభలకే పరిమితమైపోతే మార్పు ఎలా? అన్న ప్రశ్న మాత్రం నిరుత్తరంగా మిగిలిపోతోంది.

# విధులు నిర్వహిస్తుండగా గుండెపోటుతో ఉద్యోగి మృతి



సదాశివపేట మేజర్ న్యూస్: విధులు నిర్వహిస్తుండగానే గుండెపోటుతో ఉద్యోగి మృతి చెందిన విషాదకర సంఘటన సదాశివపేట ప్రభుత్వ పశువైద్య ఆసుపత్రిలో గురువారం జరిగింది. నందికంది గ్రామానికి చెందిన నారాయణ (59) పశువైద్యశాలలో కాంపౌండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కుర్చీలో కూర్చున్న సమయంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. ఆసుపత్రి సిబ్బంది వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం హుటాహుటిన తరలించినా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో ఆసుపత్రిలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# విషాదం వెనుక ప్రమాదం
# పశువుల మేత కోస్తుండగా రైతు ప్రాణం తీసిన కరెంట్ వైరు!



సదాశివపేట మేజర్ న్యూస్ : ఓ నిర్లక్ష్యం ఓ కుటుంబాన్ని కన్నీటి మడుగులో ముంచింది. పశువులకు మేత కోస్తున్న ఓ రైతు, ప్రమాదవశాత్తూ కరెంట్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయిన విషాదకర ఘటన సదాశివపేట మండలం మెలి లిగిరిపేట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికంగా ప్రశాంతంగా జీవనం కొనసాగిస్తున్న రాజా రెడ్డి (వయస్సు 55) తన పొలాల్లోని డైరీ ఫారానికి పశువుల మేత కోస్తున్న సమయంలో, విద్యుత్ సరఫరా కోసం వెళుతున్న ఓ వైరు తెగిపోయి నేలపై పడింది. అపహాసంగా కనిపించిన ఆ వైరే అతని జీవితాన్ని కాల్చేసింది. మెదడు తలదించుకునేలా వైరును గమనించక ఆ వైపు అడుగువేసిన రాజా రెడ్డికి మెలికలు తిరిగిన విద్యుత్ షాక్ తగలింది. అచేతన స్థితిలో కుప్పకూలిన ఆయనను చూసిన చుట్టుపక్కల రైతులు హడలిపోయారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి ఆసుపత్రికి తరలించినా, అప్పటికే రాజా రెడ్డి మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

ఈ ఘటనపై గ్రామస్తులు మండిపడుతున్నారు. "విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లే అమాయక రైతు బలయ్యాడు," అని వాపోతున్నారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# నిజాంపూర్ పాఠశాలకు ప్రతిష్టాత్మక రాష్ట్ర అవార్డు

## – పర్యావరణ పరిరక్షణలో ముందంజ – మంత్రి చేతుల మీదుగా సత్కారం




సంగారెడ్డి మెజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు కృషి చేసినందుకు సదాశివపేట మండలానికి చెందిన నిజాంపూర్ ప్రాథమిక పాఠశాలకు రాష్ట్ర స్థాయి అవార్డు దక్కింది. ఈ అవార్డు ద్వారా గ్రామీణ పాఠశాలలు సైతం ప్రపంచానికి మార్గదర్శకమవుతున్నాయని మరోసారి రుజువైంది. హైదరాబాద్ సనత్‌నగర్‌లోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఈ అవార్డును ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ ఈ అవార్డును స్వీకరించారు. పర్యావరణం సంరక్షణపై పాఠశాల లో విద్యార్థులకు అవగాహన కల్పించడం, వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ వంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి పాఠశాల దిశానిర్దేశం చేసింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. ఈ పురస్కారం ద్వారా గ్రామీణ విద్యా సంస్థలు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటుకోవచ్చని విద్యావర్గాలు పేర్కొంటున్నాయి.

## ఒక్క అడుగు మార్పు కొరకు నినాదంలో భాగంగా పలు పనులు పూర్తి

### : మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో ఒక్క అడుగు మార్పు అనే నినాదంతో జూన్ రెండు నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు వంద రోజులు పాటు ప్రత్యేక పారిశుధ్య మరియు అభివృద్ధి పనుల ప్రణాళికలో భాగంగా తూప్రాన్ పరిధిలోని ఆయుర్వేదిక్ హాస్పిటల్ వద్ద ఉన్న వాళ్ళ ట్యాంక్ చుట్టూ పిచ్చి మొఖం తొలగించడం జరిగింది అనంతరం 14వ వార్డులో తడి పొడి చెత్తను వేరు చేసి అక్కడివారికి అవగాహన కల్పించడం జరిగింది. మరియు వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా పెద్ద చెరువు కట్ట వద్ద మొక్కలు నాటడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా మరియు మున్సిపల్ సిబ్బంది భాస్కర్, మధు, ఇర్ఫాన్, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు – డీఈ మాధవరెడ్డి



కంది మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందిస్తామని హౌసింగ్ డీఈ మాధవరెడ్డి అన్నారు. కంది మండలం బేగంపేట గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డీఈ మాధవరెడ్డి మాట్లాడుతూ, "ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. నిరుపేద కుటుంబాలు స్వగృహం కలగాలని ప్రభుత్వం కృషి చేస్తోంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి మా ప్రజలను చల్లగా చూడు

### : మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి



కంది మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిపే జాతరలలో రేణుక ఎల్లమ్మ జాతర ముఖ్యమైనదని ప్రతి ఏడాది పెద్దసప్తమి నుంచి ప్రారంభమై మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించబడుతుందని బ్యాతోల్ మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి అన్నారు. గురువారం కంది మండలం బ్యాతోల్ గ్రామంలో జాతర లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ ఆశీస్సులతో మా ప్రజలంతా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు శ్రీను నగేష్ సికిందర్ నాయక్ నర్సింలు బిక్షపతి కిషన్ భాస్కర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.